neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03 16 గురువారం, ఏప్రిల్ 2026

NEELAGIRI VARTHA TELUGU DAILY

## ఇంటర్ లో గురుకుల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి


బి నవ్య ఎంపీసీ 981 మార్కులు

కొవ్వూరు ఇంటర్ ఫలితాలు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థినిలు అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మేరీ సౌరమ్మ తెలిపారు. ప్రిన్సిపాల్ తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం ఇంటర్ ఫలితాలు వెలువడ్డాయని ప్రథమ సంవత్సరంలో 77 మంది గాను71 మంది(92 శాతం) ఉత్తీర్ణులయ్యారని కె చిన్ని తల్లి ఎంపీసీ 457 మార్కులు వి నర్మద బైపిసి 439 అత్యధిక మార్కులు సాధించారని ద్వితీయ సంవత్సరంలో 73 మందికి గాను 72 మంది (99 శాతం) ఉత్తీర్ణులయ్యారని బి నవ్య ఎంపీసీ 981 మార్కులు సిహెచ్ చైతన్య లక్ష్మి బైపీసీ 980 మార్కులు విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించారని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు ఆధ్వర్యంలోబుధవార కొవ్వూరు రైల్వే స్టేషన్, బస్ కాంప్లెక్స్ మాల్స్ థియేటర్స్ లలో ప్రజలకు అగ్ని ప్రమాదాలు నివారణ ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు .ప్రజలకు పాంప్లెట్స్, వాల్ పోస్టర్లు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.అనంతరం కొవ్వూరు బస్టాండ్ కూడలి రోడ్డు వద్ద ఫైర్ ఆఫీసర్ వేణు సిబ్బంది అగ్నిమాపక మాక్ డ్రిల్స్ ప్రదర్శించారుఅగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో స్పందించడం, ప్రాథమిక అగ్నిమాపక పరికరాలను సరిగా వినియోగించడం, అత్యవసర సేవలను వెంటనే సంప్రదించడం ద్వారా ప్రాణనష్టం మరియు ఆస్తినష్టం తగ్గించవచ్చని అధికారులు సూచించారు. ప్రజలందరూ అగ్నిమాపక భద్రతా నియమాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజర్ ఎం అభిరాం నాయక్ ఆర్టీసీ సిబ్బంది ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు

-






# నేడు తెలుగు నాటకరంగ దినోత్సవం

## -సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి

నీలగిరి వార్తా ప్రతినిధి

తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న నిర్వహిస్తారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్ణయించడం జరిగింది. నాటక ప్రదర్శనతోపాటు నాటకానికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులు జరగాలని, నాటక కళాకారుల జయంతులను వర్ధంతులను నిర్వహించడం ద్వారా ప్రజల్లో నాటక కళ పట్ల ఉత్సాహం, విలువలు పెరుగుతాయని, వీటన్నింటిని సమతుల్యం చేసేలా ఉండేందుకు నాటకరంగ దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలుగు నాటక కళాకారులు భావించారు. అయితే, ఏ రోజును నాటకరంగం దినోత్సవంగా చేయాలన్న అంశంపై అనేక చర్చలు జరిగాయి. అనేకమంది అనేక పేర్లూ, తేదీలు సూచించారు.దీనికి 2000వ సంవత్సరంలో బీజం పడింది. 2000వ సంవత్సరంలో కొంతమంది యువనాటక కళకారులతో కలిసి డా. పెద్ది రామారావు ఆధ్వర్యంలో యవనిక త్రైమాసిక నాటకరంగ పత్రిక ప్రారంభమయింది. నాలుగేళ్ళపాటు నడిచిన ఈ పత్రికలో ప్రపంచ, భారతీయ, తెలుగు నాటకరంగాలకు సంబంధించి నాటక ముఖ్యులు, ఔత్సాహికులు రాసిన అనేక వ్యాసాలను యవనిక ప్రచురించడంతోపాటు నాటకరంగ కార్యక్రమాలు, నాటకోత్సవాలను కూడా నిర్వహించింది. నాటకరంగాన్ని మరింత పటిష్టపరచడంకోసం ఇతర దేశాల, రాష్ట్రాల నాటకరంగానికి ఉన్నట్లుగా తెలుగు నాటకరంగానికి కూడా ఒక దినోత్సవం ఉంటే బాగుంటుందని భావించి, ఏప్రిల్ 16 తెలుగు నాటక దినోత్సవం శీర్షికతో 2000 ఏప్రిల్–జూన్ ప్రత్యేక యవనిక సంచికను ప్రచురించింది. యవనిక ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల ఐక్య వేదిక.సహకారం తోడైంది. తెలుగు నాటక కళాకారులంతా నాటకరంగ దినోత్సవ ఏర్పాటుపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 19వ శతాబ్దంలో అనువాద నాటకాలకు అధిక ప్రాధాన్యమున్న సమయంలో ప్రదర్శనలను దృష్టితో ఉంచుకొని కందుకూరి వ్యవహార ధర్మబోధిని అనే నాటకం రాసి, షేక్స్పియర్ రాసిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే అంగ్ల నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో 1880లో అనువదించి తన విద్యార్థుల చేత ప్రదర్శిపంచేశాడు. అంతేకాకుండా తెలుగు నాటకరంగంలో తొలి నాటక సమాజాన్ని కూడా వీరేశలింగమే స్థాపించాడు.



ఆధునిక తెలుగు నాటకరంగానికి విశిష్ట సేవలను అందించిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని నాటక సంస్థలు 2001 నుండి తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపాయి. ఈ క్రమంలో డా. కె.వి. రమణాచారి ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా, కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటిస్తూ 2007 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. విడుదలచేసింది. 2007, ఏప్రిల్ 16న తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా తెలుగు నాటకరంగ దినోత్సవం జరుపబడింది. వివిధ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా అనేక ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తారు. తెలుగు నాటకరంగంలో విశేష కృషి చేసిన నాటక కళాకారులకు సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలు, బిరుదులు అందజేస్తారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి


కొవ్వూరు వేసవి ఎండలు నేపథ్యంలో ప్రజలకు ఉపశయనం కలిగించేందుకు బంగారు కాశి అన్నపూర్ణ ఆధ్వర్యంలో మద్దుల శ్రీనివాస గుప్తా మనుమడు శ్రీవాస నేనీత్ మరియు సత్యవరపు ఈశ్వర మురళి,పద్మ ప్రియ ల పేర్లు మీద ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొవ్వూరు ప్రధాన రహదారిలో గల కొవ్వూరమ్మ గుడి వద్ద బుధవారం ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గెలక్సీ అధ్యక్షులు మరియు డిస్ట్రిక్ట్ ఆఫీసర్ (కల్యాణమస్తు) అయిన బంగారు కాశీ అన్నపూర్ణ పాల్గొన్నారు



## దేశంలోనే తొలి రైలు.. నేటికి 173 ఏండ్లు

నీలగిరి వార్త

మన దేశంలో మొదటి ప్యాసింజర్ రైలు నడిచింది ఇవాళే. 173 ఏళ్ల క్రితం అంటే 1853 ఏప్రిల్ 16న బాంబేలోని బోరి బందర్ స్టేషన్ నుంచి థానేకు 34 కిలోమీటర్ల దూరం వరకు ఈ రైలును నడిపారు. 14 బోగీలున్న ఈ రైలులో 400 మంది ప్రయాణించారు. ప్రస్తుతం మన దేశ రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉంది. రోజుకు 13వేలకు పైగా రైళ్లు నడుస్తాయి.



## మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి

### ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకోం

### రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం

### కాంగ్రెస్ ఎంపి మల్లు రవి మండిపాటు

న్యూఢిల్లీ,ఏప్రిల్15నీలగిరి వార్త

మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ ధ్వివిధానాలపైన పారల్మటెంట్ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అన్నారు.రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదని, మరి ఇంత కాలం మోడీ ఈ బిల్లును పట్టించుకోలేదన్నారు. 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 లోక్ సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నిక అయ్యేందుకు అవకాశం ఉండేదని అన్నారు. 2026 జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన ను కలపడంతో రాజకీయ కుట్ర ఉందన్నారు.

## పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సు

ఏప్రిల్ 15,నీలగిరి వార్త

ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్రమణ్యం ఆదేశాల మేరకు బుధవారం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు పాఠశాలల్లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమైనది.కొండపల్లి డి.ఏ.వి (ణూఎ) పబ్లిక్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో కొండపల్లి సెక్టార్ ఎస్సై చక్రధర్ విద్యార్థులకు రోడ్డు నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం సెయింట్ జేవియర్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సెక్టర్ ఎస్సై రవి వర్మ పాల్గొని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి ఎలా తప్పించుకోవచ్చో వివరించారు.చిన్న వయస్సు నుండే విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, తమ కుటుంబ సభ్యులకు కూడా హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కోరారు.

## జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

### అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు

హైదరాబాద్,ఏప్రిల్15నీలగిరి వార్త

జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. 1972 లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఏపీకి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే 270కిపైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైబ్రిడ్ పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని విమర్శించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది ఎక్కడ ఉందో చెప్పాలని అన్నారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని తెలియదా అని అన్నారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాల తీరుపై మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరికాదని అన్నారు.

# త్వరలోనే ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెస్తాం

## యూనియన్లకు అతీతంగా ఉమ్మడి ప్రెస్ క్లబ్ నిర్మాణం

## అందరికీ అందుబాటులోకి సభ్యత్వనమోదు కార్యక్రమం

## బాధ్యతలు స్వీకరించిన 12 మంది బృందం

## దిశానిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు ఆస్కాని మారుతి సాగర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కొన్ని కారణాల వలన అర్థాంతరంగా నిర్మాణ దశలో ఆగిపోయిన ప్రెస్ క్లబ్ భవనాన్ని త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కానీ మారుతి సాగర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నిర్మాణ నిర్వహణ కమిటీని యూనియన్లకు అతీతంగా బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా అస్కాని మారుతిసాగర్, గడ్డమీద బాలరాజు, తన్నీరు శ్రీనివాస్, సభ్యులుగా గుంటూరు శేఖర్, రంగు వెంకటేష్, జగదీష్, కసుకుర్తి వెంకట్, కోలేపాక వెంకట్, జి. అశోక్, గోలిపల్లి దయాకర్ రెడ్డి, సుగ్రీవుడు ముదిరాజ్, రెడ్డిబోయిన మల్లేష్ యాదవ్, మాధవరెడ్డి, శివలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్లకు సంబంధించిన 100 కి పైగా పాత్రికేయులు పాల్గొన్నారు





# బూతు స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి: మధుయాష్కిగౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త ఏప్రిల్ 15 :**

బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు డివిజన్ అధ్యక్షులు కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులతో సమావేశాన్ని మంగళవారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలలో భాగస్వామ్యం నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. త్వరలో జరగనున్న ఎస్ఐఆర్ లో ఓటర్ల తొలగింపు, చేర్పులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. కాంగ్రెస్ పార్టీ తరఫున బూత్ ఏజెంట్లు ఇందుకు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, శ్రీపాల్ రెడ్డి, బండా సురేందర్ రెడ్డి , డి.శశిధర్ రెడ్డి , బుడ్డా సత్యనారాయణ , లింగాల కిషోర్ గౌడ్ , వేణుగోపాల్ యాదవ్ , మంజుల రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు , మెగావత్ గణేష్ నాయక్, నాయకులు తులసి శ్రీనివాస్ , భీమిడి రామకృష్ణారెడ్డి , దేరంగుల కృష్ణ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , దాము మహేందర్ యాదవ్, కొండోజు శ్రీనివాస్ , రిజ్వాన్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**ఎల్బీనగర్ నీలగిరి వార్త కఏప్రిల్ 15 ):**

రేషన్ దుకాణాల ద్వారా పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా కిరాణా షాప్ లో నిల్వ ఉంచిన 7 క్వింటాల బియ్యాన్ని వనస్థలిపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాప్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. వనస్థలిపురం పోలీసుల సమాచారం మేరకు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీలోని రాధా డైరీ ప్రొడక్ట్స్ కిరాణం దుకాణంపై నమ్మదగిన సమాచారం అందుకున్న పోలీసులు రైడ్ చేసి ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది.సదరు కిరాణం షాపు నిర్వహకుల వివరాలు బిర్దార్ ఉమారావు వయసు 60 సంవత్సరాలు వృత్తి బిజినెస్ నివాసం హుడా సాయి నగర్ వనస్థలిపురం. ఆ వ్యక్తి పై ఈ మేరకు పోలీసులుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# 100% ఫలితాలతో మళ్లీ అగ్రస్థానంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్.

## విద్యలో విశ్వసనీయ బ్రాండ్‌గా మరో మైలురాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, నేడు ప్రకటించిన జదీూజు 10వ తరగతి ఫలితాల్లో మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణత సాధించి, నాణ్యమైన విద్యలో తన స్థిరమైన విశ్వసనీయతను మరోసారి నిరూపించింది.మొత్తం 500 మార్కులకు గాను సముద్రాల సంజయ్ 482 మార్కులు (96.4%) సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. మహమ్మద్ అమీర అర్బాజ్ 478 మార్కులతో 2 వ స్థానంలో, బొబ్బల అశాంక్ రెడ్డి 471 మార్కులు సాధించి 3 వ స్థానంలో ప్రతిభను చాటారు.

**మొత్తం 56 మంది విద్యార్థుల్లో:**


10 మంది 90% పైగా

24 మంది 80% పైగా

17 మంది 70% పైగా

5 మంది 60% పైగా మార్కులు సాధించడం గమనార్హం.మొత్తం విద్యార్థుల్లో 61% మంది విద్యార్థులు 80% మార్కులకు పైగా సాధించినవారు.మొత్తం 100 మార్క్స్ కు గాను సబ్జెక్ట్ ల వారీగా అత్యధిక మార్క్స్ సాధించిన వివరాలు: ఇంగ్లీష్ -- 99/100, తెలుగు -- 98/100, హిందీ -- 90/100, మ్యాథ్స్ -- 92/100, సైన్స్ -- 93/100, సోషల్ -- 95/100, ఐటీ -- 100/100 మార్కులు.స్కూల్ చైర్మన్ లయన్ డా. నడిపెల్లి వెంకటేశ్వరరావు గారి నాయకత్వంలో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక సదుపాయాలు, క్రమబద్ధమైన అకడమిక్ ప్లానింగ్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడుతోంది.

డైరెక్టర్ నడిపెల్లి అన్వేష్ రావు గారు మాట్లాడుతూ, "480 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 11వ క్లాస్ నందు ఫ్రీ ఎడ్యుకేషన్, 90% పైగా సాధించిన వారికి 75% ఫ్రీ, 85% పైగా మార్క్స్ సాధించిన వారికి 50% ఫీజుల్లో ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాము. ప్రతిభను ప్రోత్సహించడం మా లక్ష్యం" అన్నారు.బిర్లా ఓపెన్ మైండ్స్ -- అకడమిక్ ఎక్సలెన్స్, హోలిస్టిక్ డెవలప్‌మెంట్, మరియు భవిష్యత్తుకు బలమైన పునాది కల్పించే ఉత్తమ విద్యాసంస్థగా మరోసారి నిలిచింది. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.













# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండా

## - సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం

## - పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించిన పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సరైన ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ పని చేస్తుందని సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆయా జర్నలిస్టు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నూతన కమిటీ వేసుకునేందుకు ముందుకు వచ్చిన జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు జరిగినప్పటికి భవన నిర్మాణం చేసుకోలేకపోవడం బాధకరమన్నారు. తద్వారా జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అందరిని కలుపుకొని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాటుపడుతుందన్నారు. ప్రతి జర్నలిస్టు నూతన కార్యవర్గానికి సహకరించి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంతో పాటు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాస రావు, అధ్యక్షులుగా వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు, కోశాధికారిగా తల్లాడ చందన్, గౌరవ సలహాదారులుగా మిక్కిలినేని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, గుండా శ్రీనివాస్ గుప్తా, తోట నర్సయ్య, వర్ధిల్లి అరుణ క్రిష్ణ, బంటు క్రిష్ణ, చల్లా చంద్రశేకర్, రాపర్తి మహేష్, ప్రచార కార్యదర్శిగా ఉటూకూరి రవిందర్, ఉపాధ్యక్షులుగా సుంకరబోయిన వెంకటయ్య, పెద్దింటి శ్యాంసుందర్రెడ్డి, చౌగాని నరేందర్, మదూరి బ్రహ్మాచారి, దేవరగట్ల సతీష్, పులుసు నాగరాజు, గుడిపూడి రామక్రిష్ణ, ఉయ్యాల నర్సయ్య, ఖలీల్, మామిడి శ్రావణ్, బొడ్డు నాగరాజు, వేల్పుల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా కందుకూరి యాదగిరి, అమరగాని నాగేందర్, మాదగాని వేణు, కందుల నాగరాజు, ఎరుకల సైదులు, బుక్క ఉపేందర్, పెనుగొండ మల్లికార్జున్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, దుర్గం బాలు, సంయుక్త కార్యదర్శులుగా బచ్చు పురుషోత్తం, షేక్ రషీద్, మాదవ్, కొండ్లి క్రిష్ణయ్య, పుట్ట రాంబాబు, బచ్చలకూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా లింగాల సాయి, కంచర్ల సురేందర్, జంపాల ఉపేందర్, దుస్స చంద్రశేఖర్, గిరిష్ కుమార్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, గునగంటి సురేష్, బుక్క రాంబాబు, ఉట్కూరి రవిందర్, జర్నలిస్టు సంఘాల నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి తోపాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వజయంతి

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసిల్దార్, వి సరిత ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త ఏప్రిల్ 15:):**

మునగాల:మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలైన తహసిల్దార్ కార్యాలయం మండలప్రజా పరిషత్ కార్యాలయం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ వి సరిత, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని యువతి, యువకులు ఆయన కల్పించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు బడుగు, బలహీన, వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు, ఈకార్యక్రమంలో ఆర్ఐ రామారావు, ఎం పి ఓ నరేష్, బి విజయ్ కుమార్, టైపిస్ట్ ఖమర్ సుల్తానా, పంచాయతీ సెక్రెటరీ టి చంద్రశేఖర్,కార్యాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..





# కోదాడ ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి బాగోతం.

## నిబంధనలకు వ్యతిరేకంగా భూమి బదలాయింపు..

## తనకు అధికారులు అన్యాయం చేశారని బాధితుడు జహీర్ అహ్మద్ ఆవేదన...

## గతంలో కోదాడ ఎమ్మార్వో కార్యాలయంలో ధరణి ఆపరేటర్ గా పనిచేసి సస్పెండ్ అయిన ఓ ఉద్యోగి ఈ దందలో కీలకపాత్ర అని బాధితుల ఆరోపణ..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 15**



మునగాల:కోదాడ మండలం ద్వారకుంట రెవెన్యూ పరిధిలోని 134 సర్వే నెంబర్ లో గల ఐదు ఎకరాల రెండు గుంటల భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారులు కోదాడకు చెందిన జలీల్ నాయక్ పేరు పైకి మార్చారని బాధితుడు జహీర్ అహ్మద్ బుధవారం కోదాడ ఆర్టీవో కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపి విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. తన తల్లి అహ్మద్ ఉన్నిసా బేగం పేరా ఈ భూమి ఉందని గత ఏడాది జులైలో సెల్ కం జిపిఏ డాక్యుమెంటు తో ఈ భూమిని నాలా కన్వర్షన్ మూటేషన్ చేశారని వాపోయాడు. ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసే సస్పెండ్ అయిన ధరణి ఆపరేటర్ వెంకయ్య, ఈ దందాలో కీలక వ్యక్తి అని ఆరోపించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీ సీనియర్ నాయకుడు ఒకరు ఎమ్మార్వో పైకి ఒత్తిడి తీసుకువచ్చి వీరికి సహకరించారని తెలిపారు. ఇట్టి భూమి పంచనామా సైతం అర్ ఐ జగదీష్ భూమి వద్దకు వెళ్లి ప్రక్కన రైతులతో కాకుండా వారికి అనుకూలమైన వ్యక్తులతో సాక్షిగా సంతకాలు చేయించి పంచనమా చేశారని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ముడుపులు తీసుకొని రిపోర్టు ఇచ్చారని ఆరోపించారు. ఇదే విషయమై తనకు న్యాయం జరగాలని లోకాయుక్తను ఆశ్రయించానని బాధితులు వాపోయాడు. స్థానిక ఎమ్మార్వో వాజీద్ అలీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి భూమిని తమకు కాకుండా చేశాడని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తమకు న్యాయపరంగా చెందల్సిన భూమిని అప్పగించి అక్రమంగా భూమిపై హక్కులు కల్పించిన ఎమ్మార్వో, ఆర్ ఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తన తల్లి 2010లో మృతి చెందినదని కాగా 2006లో జిపిఏ చేసిందని తెలిపారు. చనిపోయిన తర్వాత 2025 జూలైలో అధికారులు జిపిఏతో అన్యాయంగా ముటేషన్ చేశారని తెలిపారు

# కేశవ పల్లి గ్రామంలో జల మహోత్సవ సభ నిర్వహించారు

## గ్రామంలో గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలి

## గ్రామ సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కృష్ణా గోదావరి నదుల ప్రధాన రిజర్వేయర్ల నుండి శుద్ధి చేసిన సురక్షితమైన తాగునీటి పైపులైన్ల ద్వారా గ్రామాల ప్రజలకు అందించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రతిసాత్మక పతకమే మిషన్ భగీరథ కేశవ పల్లి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీటి నల్లాలు బిగించుకోవాలని నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని తెలిపారు.గ్రామంలో మొత్తం 245 నల్లాలు ఉన్నాయని ప్రతి ఇంటిదగ్గర నీళ్లు వచ్చే కొళాయి నీ శుభ్రంగా ఉంచుకునేందుకు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ కార్యదర్శి జై సింహ రెడ్డి ,ఈ ఈ రవికుమార్, డి ఈ ఈ. రత్న ప్రసాద్, ఏ ఈ ఈ అనిల్ కుమార్, ఏ ఈ ఈ రాఘవేందర్, ఉపసర్పంచ్ జ్యోతి పరశురాం, వార్డు మెంబర్లు, మల్ రెడ్డి, వినోద్ కుమార్, జి గోవర్ధన్ అనిల్ కుమార్, వెంకటమ్మ, ఏ లక్ష్మి, రాధిక, వాటర్ మెన్ కుమార్, గ్రామ ప్రజలు. పరమేష్, కిష్టయ్య, మాధవరెడ్డి, సురేష్, సందీప్, అశోక్, రాధిక, తదితరులు పాల్గొన్నారు.





# పాలమూరు నీళ్లు మా హక్కు
# అన్యాయం జరిగితే మరో ఉద్యమం తప్పదు!

- షాద్ నగర్‌కు తీరని అన్యాయం.. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఏది?-
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఉద్యమ వేదిక నేతల ధ్వజం

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్‌నగర్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని, పాలమూరు నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించడాన్ని నిరసిస్తూ షాద్‌నగర్ పాలమూరు ఉద్యమ వేదిక నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉద్యమ వేదిక చైర్మన్ రాజేందర్ రెడ్డి, కన్వీనర్ రాఘవులు రాజేందర్ మరియు టీ జీ శ్రీనివాస్ మాట్లాడారు.?మా నీళ్లు మళ్లించడం ఏ న్యాయం?పాలమూరు జిల్లాకు కేటాయించిన నీటిని దిండి, దుందుభి వాగుల ద్వారా నల్లగొండకు తరలించడం స్థానిక ప్రజలను వంచించడమేనని నేతలు మండిపడ్డారు. "మా ప్రాజెక్టును గాలికి వదిలేసి, మా నీళ్లను వేరే జిల్లాలకు తరలించడం వెనుక ఉన్న మతలబు ఏంటి?" అని వారు ప్రశ్నించారు.?అబద్ధాల పునాదులపై ప్రాజెక్టు ప్రచారం:గత ప్రభుత్వం ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని చెప్పడం పచ్చి అబద్ధమని, క్షేత్రస్థాయిలో 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వారు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంపై చూపిన శ్రద్ధ పాలమూరుపై చూపలేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రాజెక్టును వాడుకున్నారని విమర్శించారు.
?షాద్ నగర్ ప్రజల కల.. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్:నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు ఇప్పటికీ అడుగు ముందుకు పడకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థల పరిశీలన పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప, పనుల్లో పురోగతి లేదని పేర్కొన్నారు.?ప్రభుత్వాలకు హెచ్చరిక:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పాలమూరు జిల్లా కీలకంగా నిలిచినప్పటికీ, ప్రాజెక్టుల విషయంలో అదే నిర్లక్ష్యం కొనసాగడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్యంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.




?మరో పోరాటానికి సిద్ధం:తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పాలమూరు నీటి హక్కుల కోసం మరో భారీ ఉద్యమానికి తాము సిద్ధమవుతున్నట్లు నేతలు స్పష్టం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసే వరకు పోరాటం ఆగదని వారు హెచ్చరించారు.?ఈ సమావేశంలో నాయకులు టీజీ శ్రీనివాస్, వి. రామారావు, సుధాకర్ రెడ్డి మరియు ఇతర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# దేవర కొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ,మహాసభ





శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నానక్రంగూడ లో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ నానక్రంగూడ , ఖాజాగూడ , ఖాజాగూడ క్రాస్ రోడ్స్, రాయదుర్గం, గచ్చిబౌలి, ట్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో సర్కిల్ మీదుగా నానక్రంగూడ చేరుకుంది. తదనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కళాకారులు అంబేద్కర్ స్మృతి గీతాలు ఆహుతులను సభకి హాజరైన ప్రజలను అమితంగా ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కృష్ణ రెడ్డి చిట్టేది పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి ఆదినారాయణ, ప్రొఫెసర్ మద్దిలేటి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. దేవరకొండ బాలకృష్ణ మాట్లాడుతూ మహనీయుల జయంతి సభలు నిర్వహించడంతో పాటుగా వారి జీవిత ప్రయాణంలోని వివిధ సంఘటనల నుండి యువత ప్రేరణ పొంది వారి జీవితాలని మార్చుకోవాలని సూచించారు. దేశాల భూపాల్ మాట్లాడుతూ నేటి సమాజం తమ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడిపి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ కేవలం మాల మాదిగలకు మాత్రమే నాయకుడు కాదని, వారి సేవల వల్ల మహిళలకి స్వేచ్ఛ, కార్మికులకు నియంత్రిత పని గంటలు, దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ వచ్చాయని తెలిపారు.

# డాక్టర్ వి. మల్లికార్జున్ గారికి ఘనంగా జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్‌నగర్: ప్రజా దర్బార్ రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జ్ మరియు ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు జర్నలిస్ట్ డాక్టర్ వి. మల్లికార్జున్ గారి పుట్టినరోజు వేడుకలు షాద్‌నగర్‌లో ఘనంగా జరిగాయి.?వేడుక ముఖ్యాంశాలు:?ఆధ్వర్యం: షాద్‌నగర్ తాలూకా ప్రింట్ మీడియా అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర.?సన్మానం: మల్లికార్జున్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అల్వాల దర్శన్ గౌడ్, జర్నలిస్టులు కృష్ణ, అరవింద్ తదితరులు పాల్గొని ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు."జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మల్లికార్జున్ గారు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని సహచర జర్నలిస్టులు ఆకాంక్షించారు."





# జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

గోపి నగర్ జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా, కన్నుల పండుగలా నిర్వహించబడ్డాయి. ఈమహోత్సవాన్ని సంఘ అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్ , కమిటీ సభ్యుల సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం అంబేద్కర్ చిత్రపటాలతో, జెండాలతో అలంకరించబడగా, భక్తి, గౌరవభావాలతో నిండిన వాతావరణంనెలకొంది. ఈవేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ , మాజీ జడ్పీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి లు విచ్చేసి కార్యక్రమాన్ని శోభాయమానంగా మార్చారు. మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ , సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి , కొల్లూరి పద్మారావు, మారబోయిన రాజు యాదవ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ , ఇతర స్థానిక నాయకులు, ప్రముఖులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ భారత సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన అపారమైన సేవలను స్మరించారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే దిశగా మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. అలాగే హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు సమాన హక్కులు కల్పించడం, ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేయడం, కార్మిక చట్టాల రూపకల్పన, రిజర్వేషన్ విధానం అమలు వంటి అనేక




విప్లవాత్మక మార్పులను అంబేద్కర్ తీసుకువచ్చిన విషయాన్ని వివరంగా వెల్లడించారు. వారి ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి వంటి విలువలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెంపొందించడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.కార్యక్రమం అనంతరం విచ్చేసిన అతిథులు, సభ్యులు, స్థానిక ప్రజలందరికీ భోజన వసతి ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కి తమ గౌరవాన్ని చాటుకున్నారు. మొత్తం కార్యక్రమం ఎంతో విజయవంతంగా, ఉత్సాహభరితంగా ముగిసింది.

# రైతులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం దౌర్జన్యం

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు టైగర్ కృష్ణయ్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



పరిగి మండలం రాపోల్, కాలాపూర్ , గ్రామాలల్లో భూములు కోల్పోతున్న రైతుల పై, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పోలీసు లాటి చార్జి చేయడాన్ని, అక్రమ అరెస్టులు చేయడాన్ని, అనేకమంది మహిళారైతుల పట్ల, మగ పోలీసులు, అసభ్యంగా, దురుసుగా, ప్రవర్తించడాన్ని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టైగర్ కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన రైతుల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ లో కాలాపూర్, రాపోల్ ,రైతుల పట్ల వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మంది రైతులకు గాయాలయ్యాయని, ఆసుపత్రుల పాలయ్యారని, తమ విలువైన భూములను లాక్కోవద్దని ప్రభుత్వాన్ని,సీఎం . రేవంత్ రెడ్డిని, జిల్లా కలెక్టర్ ను , వేడుకున్న రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ కర్కశంగా, దుర్మార్గంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ఏంటో ప్రభుత్వం ప్రకటించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, భూములు గుంజుకోవడానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదందలు చేస్తుందని, రైతుల నుండి భూములను లాక్కొని, తన బంధు వర్గానికి, తన మంత్రివర్గానికి, కేకు పంచినట్టుగా పంచి పెడుతున్నాడని విమర్శించారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం నుండి రైతులు ఎన్టీఆర్ చౌరస్తా వరకు, శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే, వికారాబాద్ పోలీసులు రైతుల పట్ల మహిళలని చూడకుండా, మగవాళ్ళని చూడకుండా, దౌర్జన్యం చేయడాన్ని కృష్ణయ్య తీవ్రంగా తప్పు పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కచ్చితంగా రైతులు రాబోవు రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని, హామీ ఇచ్చారు. రాబోవు రోజుల్లో, కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, రైతుల నుండి బలవంతంగా భూములను గుంజుకుంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, హెచ్చరించారు. రైతులకు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పరిగి మండలం రాపోలు కాలాపూర్ రైతులకు జిల్లాలో ఉన్న అన్ని పార్టీలు మద్దతు తెలియజేయాలని, అన్ని రైతు సంఘాలు మద్దతు, ప్రకటించాలని, రైతులకు ప్రజా మద్దతు పెంచాలని, కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

# చింతబాయి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

పోషణ పక్షంలో భాగంగా చింత బాయి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు బాలింతలు , పిల్లలు తీసుకోవలసిన పోషక విలువల గురించి సిడిపిఓ చంద్రకళ వివరించడం జరిగింది, మన పరిసరాలలో దొరికే కాయగూరలు ఆకుకూరలు పండ్లు తప్పకుండా తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే చింతబాయి అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలచే గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లల చేత తల్లిదండ్రుల ముందు పిల్లల యొక్క ఆక్టివిటీస్ ని ప్రదర్శింపజేయడం జరిగింది. ఈ విధంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసులో ఆటలు పాటలు కథలు సంభాషణ ద్వారా పిల్లల మెదడు 90% అభివృద్ధి జరుగుతుంది. కావున ఈ వయసులో పిల్లలకు ఆటపాటలతో విద్యను అందించాల్సిన అవసరం చాలా ఉంది అని తెలియజేశారు .ఈ విషయంలో తల్లిదండ్రులు ఇంటి వద్ద మరియు అంగన్వాడీ టీచర్ స్కూల్లో పిల్లలకు ఎక్కువగా నేర్చుకునే అవకాశాలను కల్పించడం ద్వారా వాళ్ళ అభివృద్ధి మైలురాళ్లను చేరుకుంటారని తెలియజేశారు వాళ్లకు తగినన్ని అవకాశాలు కల్పించకపోవడం వల్ల వారికి ఏ వయస్సులో జరగాల్సిన అభివృద్ధి జరగకుండా కుంటుపడుతుందని తెలియజేయడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ ఇప్పుడు ఎక్కువగా ఎండలు ఉండటం వల్ల తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత సాలమ్మ ఆయా వెంకటమ్మ తల్లిదండ్రులు పాల్గొనటం జరిగింది.



# కురియా తండలో పోషణ పక్వాడ కార్యక్రమం

**హాజరైన సూపర్వైజర్ వాణి**

**నీలగిరి వార్త /ఏప్రిల్ 15/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు ఈనెల 09-నుండి 23 వరకు నిర్వహించే పోషణ పక్వాడా లో భాగంగా బుధవారం చిల్లాపురం సెక్టర్ పరిధిలోగల కురియతాండ అంగన్వాడీ కేంద్రంలో మనం పిల్లల అభివృద్ధి దశలను గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తున్నాముఇది భాగంగా జరుగుతోంది

**లక్ష్యం: పిల్లల్లో ఏమైనా అభివృద్ధిఆలస్యం ఉంటే త్వరగా గుర్తించడం**

కార్యక్రమం పై సమావేశం నిర్వహించి సూపర్ వైజర్ వాణి మాట్లాడుతూ తల్లులకు పిల్లల అభివృద్ధి అంటే ఏమిటి?ల్లలు వయస్సుకు అనుగుణంగా ఎదగడంమూడు ముఖ్య అంశాలు:
మాట కదలికలు (వీశీజవఎవత్)స్పందన మైల్స్టోన్ చెక్‌లిస్ట్ ఉపయోగంప్రతి పిల్లలో వయస్సు ప్రకారం అభివృద్ధి ఉండాలిఉదాహరణకు:6 నెలలలో ? చిరునవ్వు, తిరగడం1 సంవత్సరంలో ? నడవడానికి ప్రయత్నం2 సంవత్సరాలలో ? చిన్న చిన్న మాటలు మాట్లాడటంఇవి లేకపోతే వెంటనే గుర్తించాలిప్రేమగా చూసుకోవాలిపోషకాహారం ఇవ్వాలిటీవీ / మొబైల్ ఎక్కువగా చూపించకూడదు అంగన్‌వాడీ కేంద్రంలో , గ్రోత్ మానిటరింగ్, కౌన్సెలింగ్ ఉచితంగా దొరుకుతాయి. కావున అందరూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు ఈ యొక్క కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి: టి. జెస్సికా స్కూల్ హెడ్మాస్టర్: ఎం.సైదులు సర్పంచ్ :డి. లక్ష్మీ బలరాం నాయక్ఉప సర్పంచ్: డి.హుస్సేన్వార్డ్ మెంబర్ : ఎన్.స్వాతిఆశా వర్కర్ :డి. ధనలక్ష్మిఅంగన్వాడీ టీచర్స్ : నీలావతిఅంగన్వాడీ హెల్పర్స్ : హచ్చి గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు కిషోర్ బాలికలు పెద్దలు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు



# కుల వ్యవస్థను నిర్మూలించాలి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ భారతదేశంలో కొనసాగుతున్న కులవ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రపంచంలో సుమారు 176 దేశాలు ఉన్నప్పటికీ,భారతదేశంలో ఉన్నంత విస్తృతమైన కుల వ్యవస్థ ఇతర దేశాల్లో లేదని ఆయన పేర్కొన్నారు.కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని గుర్తుచేశారు శీతల రోషపతి. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలలో కులవ్యవస్థ నిర్మూలనపై విస్తృత చర్చ జరుగుతోందని,క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ప్రభుత్వ సౌకర్యాలు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా చర్చనీయాంశమైందని అన్నారు.మూడువేల సంవత్సరాల చరిత్ర కలిగిన కుల వ్యవస్థ ఇప్పటికీ కొనసాగడానికి వివాహ వ్యవస్థ ప్రధాన కారణమని, సామాజిక శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడిస్తున్నాయని అన్నారు.కులాంతర వివాహాలు,కుల వ్యవస్థను బలహీనపరుస్తాయని పేర్కొన్నారు.2002లో సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పులో కులాంతర వివాహం తప్పు కాదని స్పష్టం చేసినప్పటికీ,సమాజంలో ఇంకా ఇలాంటి వివాహాలపై వ్యతిరేకత కొనసాగుతోందని అన్నారు.కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై వివక్ష, బహిష్కరణ,దాడులు జరుగుతున్నాయని,కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని శీతల రోషపతి తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు,న్యాయ వ్యవస్థలు విశాల దృక్పథంతో వ్యవహరించి కులాంతర వివాహాలు చేసుకున్న వారికి న్యాయం చేయాలని కోరారు.కుల వ్యవస్థ నిర్మూలనలో సుప్రీంకోర్టు కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,మనీ,నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలి చీకూరి లీలాగౌడ్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**



మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికగా 50 శాతం సబ్ కోటా కేటాయించాలని బీసీ మహిళా నాయకురాలు చీకూరి లీలావతి డిమాండ్ చేశారు.

ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో చీకూరి లీలావతి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీ మహిళలకు మద్దతుగా నిలవాలని కోరారు.అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.బీసీ మహిళలు నారీ శక్తిగా గళం విప్పి తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు.ఇప్పుడు స్పందించకపోతే మహిళా రిజర్వేషన్లలో అగ్రవర్ణాల మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కే ప్రమాదం ఉందని లీలావతి ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి బీసీ గళం పార్లమెంట్‌కు చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలిగా తాను బీసీ మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని చీకూరి లీలావతి స్పష్టం చేశారు.

# ఫిట్నెస్ చార్జీలు,గ్రీన్ టాక్సీలో లారీ యజమానులుపై ఆర్థిక భారం తగ్గించడం హర్షణీయం

## కోతి సంపత్ రెడ్డి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

లారీ యజమానుల కొరకు కృషి చేస్తున్న తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేంద్ర రెడ్డికి,వారి కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు కోతి సంపత్ రెడ్డి. రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి చిత్ర పటాలకి బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్.కేంద్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు దాటిన లారీలపై ఫిట్నెస్ చార్జీలు 20,000 నుండి 25 వేల రూపాయలు అధిక భారాన్ని మోపిన క్రమంలో ప్రభుత్వాన్ని ప్రభుత్వ పెద్దలను ఒప్పించి 1,100 రూపాయలకే ఫిట్నెస్ చేయించే విధంగా కృషిచేసి,పాత విధానం తీసుకొచ్చే క్రమంలో ప్రభుత్వ పరంగా సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేంద్ర రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శంకర్రావు,ఇన్చార్జి సెక్రెటరీ సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ రామిశెట్టి శ్రీనివాస్,ట్రెజరర్ శ్రీనివాసరాజు,వసంత్ రెడ్డి,రవి రాజు,శివరామరాజు,శ్రీనివాస్, అలీ,ఉదయ్,వెంకటేశ్వరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# యువత అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి''కొక్కిరేణి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ మహనీయుల విగ్రహాలకు శంకుస్థాపనచేసిన కోదాడ డీఎస్పీ ఆర్. శ్రీనివాసరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 15**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో యువత సమాజం ఎడల అంకితభావంతో ఉండి సామాజిక సేవలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనసాగించాలని కోదాడ డిఎస్పి ఆర్.శ్రీనివాసరెడ్డి యువతకు పిలుపునిచ్చారు మంగళవారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ గార్ల విగ్రహ శంకుస్థాపన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైవారు మాట్లాడారు,

ఈసందర్భంగా జరిగినసభకు, అంబేద్కర్ యువసేన నాయకులు ములకలపల్లి కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డి.ఎస్.పి ఆర్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక మేధావిగా ఎన్నో కష్టాలు ఎదుర్కొని కష్టపడి చదువుకొని భారత రాజ్యాంగాన్ని రచించడం అంటే ఆయన ఎంతో చదువుకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు చదివే అంబేద్కర్ను ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా విద్య ఉపయోగపడిందని
వారుగుర్తుచేశారు,ఈనాడు
యువకులందరూ చదువుకొని మంచి విజ్ఞానవంతులులై సమాజాభివృద్ధికి పాటుపడాలని వారు సూచించారు,
ఈకార్యక్రమంలో,సాంఘిక సంక్షేమ జిల్లాఅధికారి జి.లత స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్,ఏ.ఎస్. డబ్ల్యూ,బాణావత్ తారాబాయి, ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు చితలపాటి చిన్న శ్రీరాములు, టీఎస్జీవోస్ జిల్లాప్రధానకార్యదర్శి దున్న శ్యామ్,మాలమహానాడు రాష్ట్రఅధ్యక్షులు తలమల హసేన్ మునగాల మాజీ ఎంపీపీ జడ్పిటిసి ములకలపల్లి రాములు, సూర్యాపేట మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం,కెవిపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి కోట గోపి,మైనార్టీ నాయకులు కాలే అహ్మద్ గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను గ్రామ సింగిల్ విండో మాజీ చైర్మన్ మెదరమట్ల వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు ఉప సర్పంచ్ నందిగామ సుశీల కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి దిరావత్ రవి మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలపాటి సుమలత, కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు నూక రంగయ్య, అంబేద్కర్ యూత్ నాయకులు ఇంటూరు హుస్సేన్,మిట్టగడుపుల రాజ్ కుమార్, ఇంటూరి సైదులు,నవీన్ వట్టేపు నాగార్జున, వట్టేపు అంబేద్కర్, రాంబాబు,గల్లా వెంకటేష్,ములకలపల్లి వసంత కుమార్,నందిగామ చిన్న రాములు, వట్టెపు నరేష్, నందిగామ పెద్ద రాములు,క్రాంతి కుమార్,వార్డ్ మెంబర్లు ఝాన్సీ లక్ష్మి, కామల్లదుర్గమ్మ, యువసేన నాయకులు గజవెల్లి నరేష్,రేఖ లింగయ్య,మాజీసర్పంచ్ రావులపేట వెంకన్న,ముత్యాలు, సైదులు, వట్టేపు శ్రీకాంత్, ములకలపల్లి నాగరాజు, ఒట్టేపు చిన్న సైదులు,నరేందర్ గూడెపు విజయ్ మంద శ్రీరాములు ముంత రాములు, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించాలి

**అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న పాలకులు...**

**కె.వి.పి.ఎస్. జిల్లాప్రధాన కార్యదర్శి కోట గోపి...**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 15

మునగాల: భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం దళితులు ఐక్యంగా ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి మంగళవారం రాత్రి కోదాడ మండలం గొండ్రియాల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న పాలకులు రాజ్యాంగం ద్వారా దళితులకు కల్పించబడిన రిజర్వేషన్లు తీసేసే ప్రమాదముందన్నారు. క్రిస్టియన్ మతం మారిన దళితులకు ఎస్సీ హోదా రద్దు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్ష చేయాలన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అరికట్టాలని అన్నారు. టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రయోజనాల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడని అన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకొని ఉపయోగించుకోవాలని అన్నారు. అంబేద్కర్ అందరికి సమాన అవకాశాలు కల్పించడానీ అన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం యువత కృషి చేస్తూ కష్టపడి బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా జీవితాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన పాటలు, నృత్యాలు ప్రజలను బాగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బట్టు గోపి గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య, గ్రామస్థులు పిదమర్తి బాబురావు, భరత్, లక్ష్మీ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఒకే మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి బండారు,**

శివ నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 15:




రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఫార్మర్స్ రిజిస్ట్రీ మరియు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవాలి ఏవో అన్నారు
ప్రభుత్వ పథకాలు మరియు ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ మూడు విభాగాలలో వేర్వేరు ఫోన్ నంబర్లు ఉన్నట్లయితే భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.
వేర్వేరుగా ఉన్నా లేదా పాత నంబర్ అందుబాటులో లేకపోయినా వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను ఏఈఓలను సంప్రదించి ఒకే నంబర్ ఉండేలా అప్డేట్ చేయించుకోవాలి. దీనివల్ల ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు తెలిపారు.

# నూతన వధువులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్

నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 15:

మండలంలోని దామెర గ్రామానికి చెందిన పూదరి నాగరాజు–పూజ శ్రీలక్ష్మి కళ్యాణ మండపం బట్లపల్లిలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ లు దామెర యాదగిరి కోరే సత్తయ్య ఆయన వెంట బచ్చనబోయిన నాగేష్ అనిల్, బత్తుల వెంకటయ్య గ్యార కిరణ్ మద్ది స్వామి, దామెర నర్సింహ శంకర్ రాఖీ, బుషిపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో,, ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 15

మునగాల:డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కలకోవ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేశారని, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిపించిన వ్యక్తి అని, ప్రపంచ మేధావులు ఒకరని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుంభజడ వీరస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, స్వేరో జిల్లానాయకులు మాతంగిఏసుబాబు, స్వేరో నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్, కుడుముల వీరయ్య, పాలకుర్తి ఆదినారాయణ, అంబేద్కర్ యువజన సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడం హర్షణీయం

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**

నీలగిరి వార్త, సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ భానుపురి సేవా బృందం సభ్యులు వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం నాడు కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, యామా సంతోష్ లు నిత్యం అల్పాహారం పంపిణీ, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు తమ వంతు సేవలను అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 44 వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, వెంపటి రవితేజ, రాచకొండ శ్రీనివాస్, బండారు రాజా, చల్లా లక్ష్మయ్య, కలకోట లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్ గుప్త, వెంపటి శభరినాథ్, జూలకంటి నాగరాజు,మిట్టపల్లి రమేష్, వంగవేటి రమేష్ , మిర్యాల వెంకటేశ్వర్లు, కర్నాటి నాగేశ్వరరావు, జూనూతుల వేంకట శ్రీనాథ శర్మ, తదితరులు పాల్గొన్నారు.





# కాసారం మైనింగ్ పనులు నిలిపివేయాలని మైనింగ్ లారీలను నిలిపివేసిన గ్రామస్తులు





**మైనింగ్ వల్ల పంటలు సైతం కాలుష్యం**

**మూగజీవాలకు గుట్టనే జీవనాధారం**

**పలుగురాళ్ల గుట్టపై అడ్డు అదుపు లేకుండా మైనింగ్ పనులు**

**బ్లాస్టింగ్ వల్ల ఇల్లు పర్యలు వారుతున్నాయి**

**ఇష్టారాజ్యంగా మైనింగ్ బ్లాస్టింగ్**

**వాయు కాలుష్యంతో రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని కాసారం గ్రామంలోని పలుగురాళ్ల గుట్టపై మైనింగ్ వల్ల ప్రాణాలు పోతున్న అధికారులు స్పందించరా.. భూమిలో పంటలు పండక ,బోర్లు ఎండిపోయి, కనీసం పశువులను మేపుకుందామన్న బుక్కెడు గడ్డి కూడా దొరకని పరిస్థితి దాపురించింది. ఈ పాపం మాకే ఎందుకు పగలు రాత్రి తేడా లేకుండా బ్లాస్టింగ్ శబ్దాలతో రాత్రి సమయంలో నిద్రలు కూడా పోవడం లేదని, చిన్నపిల్లలు ఉలిక్కిపడుతున్నారు అంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి మా గ్రామం బలి కావాల్సిందేనా అంటూ గ్రామంలో ఎవరిని పలకరించిన మైనింగ్ పై బగ్గుమంటున్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నవభారత్ మైనింగ్ ఐదు లారీలను కాసారం గ్రామస్తులు మంగళవారం రాత్రి పట్టుకొని బుధవారం ధర్నా నిర్వహించారు. మైనింగ్ నిలిపివేయాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేదు ప్రజాభిప్రాయ స్వీకరణలో సేకరణలో ప్రజల అభిప్రాయాన్ని పరిగణంలోకి తీసుకోకుండా మైనింగ్ పనులు చేపట్టారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా లారీల అంచనాలకు మించి మైనింగ్ నుంచి రాళ్లను తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మైనింగ్ పనులు వెంటనే ఆపాలని బ్లాస్టింగ్ తో ఇల్లు దెబ్బతింటున్నాయని కండ్లకు కనపడని డస్ట్ చేరి ప్రాణాలకే ప్రమాదంగా మారిందని వారు పేర్కొన్నారు తమ గ్రామంలో పశువులు మేకలు మేపుకోవడానికి ఉన్నటువంటి ఒకే ఒక గుట్ట మైనింగ్ తో తొలుస్తున్నారని తెలిపారు పంట పొలాలలో డస్ట్ చేరి పొలాలు సైతం కలుస్తామవుతున్నాయని వీటి బోర్లు సైతం పడిపోయాయని వెంటనే మైనింగ్ను నిలుపుదల చేయాలని పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. దేవరకొండ ఎస్ఐ నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి లారీలను ఆపవద్దని తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రజలు భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

నీలగిరి వార్త, సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో సూర్యాపేట పట్టణ ప్రజలు భాగస్వాములై సూర్యాపేట పట్టణాన్ని మరొక్క సారి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుటకు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం రోజున సాయంత్రం పట్టణంలోని సద్దుల చెరువు కట్ట పై వాకర్స్ తో ఏర్పాటు చేసిన స్వక్ష సర్వేక్షన్ అవేర్ నెస్ కార్యక్రమానికి హాజరై మాట్లాడినారు.. ప్రజలు తమ ఇండ్లలోని తడి –పొడి, హాని కరమయిన చెత్తను వేరు చేసి ఇవ్వాలని అన్నారు. మురికి కాలువలలో చెత్త చెదారం వేయవద్దని తెలిపారు.. పరిసరాలను పరిశుభ్రముగా వుంచుకోవాలని అన్నారు, మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ 2026లో సూర్యాపేటను జాతీయ స్థాయిలో ముందు ఉంచుటకు ప్రజలు సహకారం, సలహాలు సూచనలు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ఛైర్మెన్ యండి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ కుమ్మరి కుంట్ల వేణు, గుణగంటి హేమ సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డి. ఇ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దిన్, ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్ ,టీఎంసీ శ్వేత, టెక్నీకల్ పర్సన్ రంజిత్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు



# ఏప్రిల్ 22న ఆర్టీసీ సమ్మె విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త



ఆర్టీసీ ఉద్యోగులు తలపెట్టిన సమ్మె ఏప్రిల్ 22 న, జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేస్తూ బుధవారం
దేవరకొండ డిపోలో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యతతో సమ్మె కొనసాగించడానికి డిపోల వారీగా కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న వైస్ ఛైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కోశాధికారి బి. యాదయ్య, బి. నరేందర్, ఎండి. మొయినుద్దీన్, డివి. నారాయణ, కరపత్రాలు విడుదల చేసిన అనంతరం జేఏసీ నాయకులు గేటింగ్ మీటింగ్ లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతు ఏప్రిల్ 22 నుండి జరుగు సమ్మె ను కార్మిక వర్గమంతా జయప్రదం చేయాలని కోరడం జరిగింది. దేవరకొండ డిపో జేఏసీ నూతన కమిటీ ఎన్నిక ఈనెల 22న జరిగే సమ్మె కొనసాగించడం కోసం దేవరకొండ డిపో జేఏసీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది డిపో జేఏసీ చైర్మన్ గా విరుగదిండ్ల శ్రీనివాస్ కండక్టర్, వైస్ చైర్మన్ గా ఓ. రమేష్ ఏ డి సి, కన్వీనర్ గా పి. హరి డ్రైవర్.కో. కన్వీనర్ లు గా వి. రాజశేఖర్, ఎండి మల్సూర్ కండక్టర్.కోశాధికారి గా ఆర్. నందు డ్రైవర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఈ రోజు జరిగిన గేట్ మీటింగ్ లో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్యవంతమైన కూరగాయల సాగు చేసుకోవాలి.

## నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఆరోగ్యవంతమైన కూరగాయల సాగు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం రైతులకు నూరు శాతం రాయితీ కూరగాయల విత్తనాల మిని కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు....రైతులు వ్యవసాయం సాగులో భాగంగా కూరగాయాల సాగును ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే విత్తనాలతో ఎలాంటి మందులు పిచికారి చేయకుండా సేంద్రియంతో కూరగాయలు పండించాలని సూచించారు. ఆకు కూరలను ఎక్కువగా సాగు చేసుకోవాలని సూచించారు. మండలం లోని. రైతాంగం కు దాదాపు 200 మిని కిట్స్ ను అందించినట్లు తెలిపారు. కావాల్సిన రైతులు వ్యవసాయ కార్యాలయం లో సంప్రందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ విస్తీరణాధికారి పి.వెంకటలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ పనులపై కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకస్మిక తనిఖీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ జిల్లా కలెక్టర్ ౘ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి బుధవారం నగరంలోని పలివేల్పాల మంత్రపూర్ కాలనీ, శ్రీనివాస నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అంశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పరిస్థితిని సమీక్షించి, ముఖ్యంగా శ్రీనివాస నగర్‌లో డీసిల్టేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రపూర్ కాలనీ సహా ఇతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.కొత్త లేఅవుట్లలో నిర్మాణాలు చేపడుతున్న వారు తప్పనిసరిగా బిల్డింగ్ పర్మిషన్లు తీసుకుంటున్నారా అనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని, రిజిస్ట్రేషన్ వివరాలు సక్రమంగా నిర్వహించాల్సిందిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. సెట్‌బ్యాక్స్, నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా అనే విషయాన్ని కచ్చితంగా తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మంత్రపూర్ కాలనీలో పార్క్ అభివృద్ధికి అనువైన భూమి లభ్యతను పరిశీలించి అవసరమైతే చర్యలు తీసుకోవాలని, సంబంధిత ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ పనులు ఏ దశలో ఉన్నాయో సమీక్షించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.శ్రీనివాస నగర్‌లో డ్రైనేజీ లైన్లు, అవుట్‌లెట్లను పరిశీలించి అవసరమైన ఎస్టిమేట్లు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ రాజేష్, సూపర్వైజర్ నరేంద్ర, శానిటేషన్ ఇన్స్పెక్టర్ భాషా నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారులు రంజిత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# జింకు వద్దు ఆరోగ్యం ముద్దు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పోషణ పక్షం 42వ డివిజన్ బెస్తవాడ అంగన్వాడి సెంటర్ నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు విద్య ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాలు ఉపయోగించి వివిధ రకాల ఆహార వంటకాలను తయారు చేసే విధానము తెలిపారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ జింక్ ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల వల్ల హానిపై అవగాహన కల్పిస్తూ పిల్లల అభివృద్ధి మైలురాళ్లను ఎలా గుర్తించాలో అంగన్వాడి టీచర్ హౌస్ విజిట్ లలో విహెచ్ఎస్ఎన్డిల లో తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు కల్పనా నవ్య ఆర్పి సురేఖ యుక్త వయసు బాలిక ప్రణయశ్రీ అంగన్వాడి టీచర్ నజీమా ఆయాలు సరస్వతి రాజ్యలక్ష్మి తల్లులు పిల్లలు పాల్గొన్నారు.




# 100 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్ లు పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ఓ సిటీలోని నెక్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నివాసంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన బుధవారం ఎగ్ కార్ట్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొని లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఎగ్ కార్ట్ స్కీమ్ వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ అదేవిధంగా కోడిగుడ్ల వినియోగం పెంపొందించుటకు ఈ స్కీమ్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావున లబ్ధిదారులందరూ ఈ స్కీమును సద్వినియోగం చేసుకొని మీరు ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జావిద్ మృతి

## - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**




ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ ఆకాల మరణం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ..కాంగ్రెస్ పార్టీ నాయకుడిని మాత్రమే కాదు...నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి,వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు...కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బచ్చలకూరి నాగరాజు ఆకాంక్షించారు.

# ఆచర్లగూడెంలో రహదారుల అభివృద్ధి పనులలో దూసుకెళ్తున్న గ్రామ పంచాయతీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పులమ్మ ఆధ్వర్యంలో, ఉప సర్పంచ్ శ్రీ ఆనం బస్విరెడ్డి పర్యవేక్షణలో రహదారుల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.గ్రామంలోని కొండపల్లి క్రాస్ రోడ్ నుంచి ఆచర్లగూడెం వరకు మరియు ఇతర అనుసంధాన గ్రామాల ప్రధాన రహదారులపై ప్రత్యేక శుభ్రత మరమ్మత్తు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రహదారుల పక్కన విస్తరించిన పిచ్చి చెట్లు, ముళ్ళపొదలు జేసీబీ యంత్రాల సహాయంతో పూర్తిగా తొలగించగా, రోడ్లపై ఉన్న గుంతలను కూడా సరిచేసి, రవాణాకు అంతరాయం కలిగించే పరిస్థితులను నివారించారు.గ్రామ ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ చర్యలతో గ్రామ ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతుండగా, గ్రామ అభివృద్ధి పట్ల పంచాయతీ ప్రతినిధుల కట్టుబాటు మరోసారి స్పష్టమైంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.



# వరంగల్ చేనేత సొసైటీల బాధ్యుల సమావేశంలో పాల్గొన్న.

## మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ లోని కొత్తవాడలో చేనేత సొసైటీల బాధ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య హాజరైనారు. ఈ సందర్భంగా చేనేత సొసైటీల బాధ్యులు చేనేత కార్మికులకు సంబంధించిన పలు సమస్యల ను ఎమ్మెల్సీ శ్రీ సారయ్య దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థిని విద్యార్థుల సంక్షేమ హాస్టల్లకు కావాల్సిన వస్తువులు కొనుగోలుకై జరిపే టెండర్ల నుండి బెడ్ షీట్లు జంపఖానాలను మినహాయించి, వాటిని నేరుగా చేనేత సొసైటీల నుంచి కొనుగోలు చేయాలని దీనివల్ల సుమారు 5000 మంది కార్మికులకు జీవనోపాధి దొరుకుతుందని కావున ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అట్టి వస్తువులు చేనేత సొసైటీ నుండి కొనుగోలు చేయాడానికి కృషి చేయాలని చేనేత సొసైటీ బాధ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య గారినీ కోరగా, వారి ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తో నేరుగా మాట్లాడి , హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు కావాల్సిన బెడ్ షీట్లు జంపఖాణాలను టెండర్ ప్రక్రియ ద్వారా కాకుండా నేరుగా చేనేత సొసైటీల నుండి మాత్రమే కొనుగోలు చేసేలా చూడాలని కోరగా, ఇందుకు శ్రీ అజిత్ రెడ్డి గారు తమ సానుకూలత వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు ,చేనేత సొసైటీ ప్రతినిధులు, ఐూ మూర్తి, ఎలగం భద్రయ్య, ఎలగం చిన్న కొమురయ్య, ఎలగం పెద్ద భద్రయ్య, జయరాజు, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్ కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకట మల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోడూరు రమేష్ అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు ల, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ అకాల మృతికి డబ్ల్యూజేఐ సంతాపం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 15 :**

నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ సూర్యాపేట సమీపంలోని పిల్లలమర్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఖమ్మం రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జావిద్, జర్నలిస్టులతో ఎంతో ఆప్యాయంగా ఉండే వారని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే గొప్ప నాయకుడిని ఖమ్మం కోల్పోయిందని, జావిద్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాకుండా, ఖమ్మం నగరాభివృద్ధికి, జర్నలిస్ట్ సమాజానికి కూడా తీరని లోటని ఆనంద్ అభిప్రాయ పడ్డారు. జావిద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని పార్థిస్తూ ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి మనో ధైర్యం కలగాలని కోరుకున్నారు.



# జావేద్ కు కన్నీటి నివాళులు



స్నేహ పుస్తకం నుండి ఒక పేజీ
అకస్మాత్తుగా అదృశ్యమైపోయింది?
చిరునవ్వుల రేడు!
స్నేహ పరిమళాలను వెదజల్లుతూ.
మిత్ర బృందం నుండి
జారుడుబండపై
జరజరా జారి మాయమై పోయిందు
ఆత్మీయు మిత్రుడు
మహ్మద్ జావేద్ కు కన్నీటి నివాళులు

# జావిద్ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్,15:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నియోజకవర్గానికి చెందిన మహ్మద్ జావిద్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించిన జావిద్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాకుండా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. శోక సంద్రంలో ఉన్న జావిద్ కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 19 నుంచి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీభద్రకాళి దేవస్థానంలో శ్రీభద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ ఆదివారం నుంచి 30వ తేదీ గురువారం వరకు పన్నెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు భద్రకాళి దేవాలయ కార్య నిర్వహణాధికారి, డీసీ రామల సునీత, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బి.శివసుబ్రమణ్యం, ప్రధానార్చకులు భద్రకాళి శేషు వెల్లడించారు. ఈమేరకు బుధవారం మధ్యాహ్నం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళ్యాణ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ధర్మకర్తలతో కలిసి వారు ఆవిష్కరించారు. 19వ తేదీ వైశాఖ శుద్ధ విదియ ఆదివారం ఉదయం నిత్యాహ్నికం, గణపతి సేవ, వాస్తు యాగం, చండీ హోమం, మహాప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు అంకురార్పణ, ఉదయం వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం వారు ఉభయ దాతలుగా, సాయంత్రం మాదిగ కుల ముఖ్యులు ఉభయ దాతలుగా,వ్యవహరిస్తారని తెలిపారు. 20వ తేదీ ధ్వజారోహణం ఉదయం వృషభ వాహనసేవ సగర (ఉప్పర) సంక్షేమ సంఘం వారు దాతలుగా, సాయంత్రం మాల కుల ముఖ్యులు దాతలుగా వ్యవహరిస్తారు. 21న శంకర జయంతి ఉదయం మకర వాహన సేవ నాయిబ్రాహ్మణ సంఘం, సాయంత్రం చంద్ర ప్రభ సేవ మేరుగు/మేర సంఘం ముఖ్యులు దాతలుగా వ్యవహరిస్థారు. 22న బుధవారం ఉదయం సింహ వాహన సేవ వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం, సాయంత్రం గజ వాహన సేవ చాత్తాద శ్రీవైష్ణవ సంఘం దాతలుగా వ్యవహరిస్థారు. 23న గురువారం ఉదయం సూర్యప్రభ వాహన సేవ ముదిరాజ్ మహాసభ, సాయంత్రం హంస వాహన సేవ తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య దాతలుగా వ్యవహరిస్తారు. 24న శుక్రవారం విద్యారణ్య జయంతి ఉదయం పల్లకీ సేవ కమ్మ సేవా సంఘం, సాయంత్రం శేష వాహన సేవ కురుమ కుల సంఘం దాతలుగా వ్యవహరిస్థారు. 25న శనివారం గంధోత్సవం మున్నూరు కాపు సంఘం, సాయంత్రం సాలబంజిక సేవ బంజారా సమాజం ఉభయ దాతలుగా వ్యవహరిస్థారు. 26న ఆదివారం హరిద్రోత్సవం తెలంగాణ గౌడ సంఘం, సాయంత్రం 7గంటలకు రథోత్సవం రెడ్డి సంక్షేమ సంఘం ఉభయ



దాతలుగా వ్యవహరిస్థారు. 27న సోమవారం ఉదయం భద్రపీఠ సేవ అఖిల భారత పద్మశాలి సంఘం, సాయంత్రం అశ్వ వాహన సేవ ఎరుకల కులస్తులు ఉభయ దాతలుగా వ్యవహరిస్థారు. అదేవిధంగా 28న మంగళవారం వసంతోత్సవం, ఉదయం విమానక సేవ తెలంగాణ రాష్ట్ర కుమ్మరి కులస్తులు, సాయంత్రం చతురంత సేవ ఉమ్మడి వరంగల్ జిల్లా రజక కులస్తులు దాతలుగా వ్యవహరిస్థారు. 29న బుధవారం ఉదయం శరభ వాహన సేవ ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం, సాయంత్రం పుష్ప రథ సేవ వెలమ సంక్షేమ సంఘం ఉభయ దాతలుగా వ్యవహరిస్థారు. అలాగే 30వ తేదీ గురువారం మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, ఉద్వాసన, శ్రీ భద్రకాళి అమ్మవారికి కుంబాభిషేకం, సాయంత్రం పుష్ప యాగం, బ్రహ్మోత్సవ పరి సమాప్తి జరుగుతుందని వారు వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదిశైవ సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహరిస్థారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు కూల్ మినరల్ వాటర్, లైటింగ్, చలువ పందిళ్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వెల్లడించారు. భక్తులు ప్రతి నిత్యం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈఓ సునీత కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ధర్మకర్తలు అనంతుల శ్రీనివాస్, కటకం రాములు, టి.వీరన్న, ఓరుగంటి పూర్ణ, జారతి వెంకట్, శ్రవణ్ కుమార్ రెడ్డి, క్రాంతి, సతీష్, మయూరి, స్రవంతి, సుగుణ, ఆంజనేయులు, మూగ శ్రీనివాస్, శ్రీధర్ రావు, ముఖ్య అర్చకులు పార్నంది నర్సింహ మూర్తి, సూపరింటెండెంట్ క్రాంతికుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఓ సిటీ స్టేడియంలో ఇూఇూ అనిల్ కుమార్ మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి ఒలంపిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కైలాస్ యాదవ్ సమీక్షంలో జిల్లా కమిటీ ఏర్పాటు జరిగింది నూతన అధ్యక్షుడిగా తోట పూర్ణచందర్ రావు ఉపాధ్యక్షులు పోలె పాక ప్రసాద్. జిల్లా రమేష్ ప్రధాన కార్యదర్శిగా లిల్లీ ఫ్లారెన్స్ కోశాధికారిగా మౌనిక గౌడ్ జాయింట్ సెక్రటరీగా జు శ్రీనివాస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి నూతన కమిటీని అభినందిస్తూ మాట్లాడుతూ క్రీడల్లో నెట్ బాల్ రాణించాలని జాతీయస్థాయిలో రాణించాలని విద్యతోపాటు క్రీడలను సమానంగా రాణించాలని నెట్ బాల్ క్రీడను స్పోర్ట్స్ కోటాలో వినియోగించుకోవాలని రాజనాల శ్రీహరి కోరారు.




# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి.

## తెలంగాణ ఉద్యమకారుడు కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ఉద్యమకారులకు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమ కారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున కరీమాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవనంలో జరిగిన జైలు జీవితం గడిపిన వారు రిమాండ్ పొందిన ఉద్యమకారుల సమావేశానికి కన్వీనర్ మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడినారు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం నెలకు 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యాములు కల్పిస్తామని పేర్కొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారిని రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ రెండో తారీఖున జరుగు ఉత్సవాలలో అర్హత కలిగిన ఉద్యమకారుల అందరికీ ప్రశంస పత్రం ఇచ్చి ప్రభుత్వం గౌరవించాలన్నారు ప్రతి ఉద్యమకారునికి ప్రభుత్వం ఇచ్చిన హామీలైన 250 గజముల ఇంటి స్థలం ప్రతి నెల 25 వేల రూపాయల పెన్షన్ లు మంజూరు చేయాలన్నారు తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులు ఎవరైనా మరణించినచో వారి కుటుంబంలో ఏ ఒక్కరికైనా ఈ పథకాలు వర్తించుటకు చొరవ చూపాలన్నారు ఎంతోమంది ఉద్యమకారులు వారిపై కేసులు లేకున్నా తెలంగాణ రాష్ట్రం కోసం అనేక పోరాటం లో పాల్గొన్నారని అటువంటి వారిని పోలీస్ శాఖ ద్వారా గుర్తించి వారికి కూడా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఇబ్బందులు ఎదుర్కొని నేడు కొందరు ఉద్యమకారులు దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు ఇట్టి సమావేశంలో ఉద్యమకారులు మేకల ఎల్లయ్య కోడూరు నరేష్ మోక్ష అంకం దేవానంద్ బొద్దుల కుమార స్వామి కెంఛ ఆనంద్ తవటం కనకరాజు ఊరుకొండ రమేష్ సోమా మధుకర్ మాటేటి రాజ్ కుమార్ ముసిని పెల్లి జమున కొడిపాక రమాదేవి పల్ల కొండ యాక లక్ష్మి చిదురాల సుజాత కొండపాక లక్ష్మి సోమ ఉపేంద్ర లు ఉన్నారు.



# క్యుమెంటేషన్ వర్తమాన సమాజానికి మార్గదర్శి -- కేయూ విసి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రజా సంబంధాల (పి ఆర్ ఓ) కార్యాలయం ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంబంధించిన పత్రికా, మీడియా క్లిప్పింగ్స్ వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం , ఓ ఎస్ డి ఆచార్య వెంకట్రాంరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మాన్యువల్ డాక్యుమెంటేషన్ ప్రస్తుత సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా పత్రాల రూపంలో సమాచారాన్ని భద్రపరచడం అవసరం తగ్గలేదని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు సరైన ఆధారాలు అందించడంలో డాక్యుమెంటేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల పౌర సంబంధాల విభాగం చేపట్టిన ఈ కార్యక్రమం విశేష ప్రాశస్త్యాన్ని సంతరించుకుందని తెలిపారు. వివిధ సందర్భాల్లో పత్రికలు, మీడియా ద్వారా వెలువడిన వార్తలను ఒకే చోట సమగ్రంగా సమీకరించడం విద్యాసంస్థకు గౌరవాన్ని తీసుకువస్తుందని అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరంలో కళాశాల కార్యకలాపాలు, విజయాలు, సంఘటనలు పత్రికలు, ఇతర మాధ్యమాలలో ప్రచురితమవుతాయని పేర్కొన్నారు. వాటిని గ్రంథరూపంలో



సమీకరించడం ద్వారా సంస్థ చరిత్రను భద్రపరచడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ దిశగా పబ్లిక్ రిలేషన్స్ విభాగం చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ మాజీ ఈసీ సభ్యులు ఆచార్య బత్తిని చంద్రమౌళి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, ఆర్ట్స్ కళాశాల పౌర సంబంధాల అధికారి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ సుచరిత, డాక్టర్ జితేందర్, హరికుమార్, కేయూ పీఆర్ఓ డాక్టర్ పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలకోవసిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికి మతానికి చెందిన వ్యక్తి కాదు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత

సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 15**

మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామశాఖఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈకార్యక్రమానికి పడిసిరి. నరసింహారావు సభ అధ్యక్షత వహించి నడిపించడం జరిగింది ఆతరువాత మునగాల మండల సీపీఎం పార్టీ కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటే ఒక కులానికి ఒక మతానికి చెందిన వ్యక్తి కాదు అని... ప్రపంచం అంత ఈరోజు జ్ఞాన దినోత్సవన్నీ నిర్వహించడం



గొప్ప విషయం అని ఆయన అన్నారు.. కానీ మన భరతదేశం లో మాత్రం ఆయనకు కనీసం గౌరవం ఇవ్వని పార్టీలు నాయకులు ఉన్నారు అని.అన్నారు ఆయన అన్ని వర్గాల ప్రజలకోసం అన్ని జాతుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు అని బుర్రి శ్రీరాములు అన్నారు సీపీఎం గ్రామ షాఖ ఆధ్వర్యంలో ప్రతి జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని ఆయన అన్నారు... ఈ నాటి యువత ఆయన భావాలు ఆయన విధానాలు మర్చిపోయి మద్యం.. గుట్కాలు వ్యాసనాలకు బానిసలై పోతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు... ఆయనకు పూలు వేసి సభలు నిర్వహిస్తే సరిపోదు అని ఆయన బావాలు ప్రజలోకి యువత తీసుకెల్లాలని బుర్రి శ్రీరాములు అన్నారు, అనంతరం కలకోవ గ్రామసర్పంచ్ మండవ వేంకటాద్రి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటే ఈనాటి యువతకు సరిగా అర్ధం కాలేదు అని...ఆయన అర్ధం అయితే ఆచరణలో పెట్టాలి అని... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అంబేద్కర్ కృషి చేశారు అని ఆయనఅన్నారు.. కలకోవ గ్రామ యువత తాగుడుకు వ్యాసనాలకు దూరంగా ఉండి మహనీయుల మార్గం లో నడవాలి అని సర్పంచ్ మండవ వెంకటాద్రి అన్నారు, ఈకార్యక్రమంలో శాఖకార్యదర్శులు కాసాని ముతయ్య. పడిసిరి. నరసింహారావు. బుర్రి బాబు. మండవ లింగయ్య. బుర్రి సతీష్. బెల్లంకొండ మోహనరావు. చిన్నప్పయ్య. గుండు రంగన్న,ముదిగొండ రామారావు, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం లో భాగంగా కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు చిల్డ్రన్స్ రోడ్డు సేఫ్టీ డే కార్యక్రమంపై అవగాహన సదస్సు.

## మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 15**

మునగాల:రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన కలిగేలా విద్యార్థులచే మానవహారం నిర్వహించిన మునగాల పోలీస్.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు మూడవ రోజున చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే భాగంగా మునగాల మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహనకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో మునగాల సి.ఐ. డి,రామకృష్ణారెడ్డి, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, విద్యార్థులతో మానవహారం నిర్వహించి రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే..ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు నియమాల పట్ల రహదారి వినియోగం పట్ల పాటించాల్సిన జాగ్రత్తల పట్ల తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అంశాల పట్ల వివరించడం జరిగింది. మానవ తప్పిదాల వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సి.ఐ.డి,రామకృష్ణారెడ్డి తెలిపారు. నేటి బాలలు రేపటి పౌరులు, రోడ్డు ప్రమాదాలు సంభవించి ఏ ఒక్క యువత అర్ధంతరంగా మరణించకూడదు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు తీసుకు వెళ్ళేటప్పుడు తీసుకు వచ్చేటప్పుడు తప్పకుండా ద్విచక్ర వాహనంపై ఉన్నవారు హెల్మెట్స్ ధరించాలి. కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి,హెల్మెట్ వినియోగము సీట్ బెల్ట్ వినియోగం గురించి పిల్లలు తల్లిదండ్రులకు వివరించాలి అని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, యువత త్రిబుల్ రైడింగ్ బైక్ రేసింగ్ లాంటిది నిర్వహించకూడదని తెలిపారు. రహదారి వినియోగంలో విద్యార్థులు యువత తప్పక నియమాలు పాటించాలని జిబ్రా క్రాసింగ్లు వైట్ లైన్స్ ఉన్న చోట రోడ్డు దాటాలని కోరారు.



# మతం మారిన వారి సర్టిఫికెట్ రద్దు కోసం న్యాయ పోరాటం

### విశ్వహిందూ పరిషత్ నేత పగడాకుల బాలస్వామి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని విశ్వహిందూ పరిషత్ నేత పగుడాకుల బాలస్వామి అన్నారు. హిందూ ధర్మం లో వివక్షను ఎదుర్కొంటున్న వారికి మాత్రమే రిజర్వేషన్లు అమలు కావాలని, హిందూ ధర్మాన్ని వీడి క్రైస్తవ మతం ఆచరిస్తున్న వ్యక్తులకు రిజర్వేషన్ పొందే అర్హత లేదని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని డాక్టర్ అంబేద్కర్ స్పష్టం చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుతం చాలామంది దళితులు సర్టిఫికెట్ లో హిందూ మతాన్ని చూపిస్తూ.. నిత్యజీవితంలో క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలస్వామి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సామాజికంగా అసమానతలు ఎదుర్కొంటున్న వారికి మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ.. సర్టిఫికెట్ కోసమే హిందూ ధర్మం కావాలి.. విద్య, ఉద్యోగం,వ్యాపారం, రాజకీయం తోపాటు పలు ప్రభుత్వ ఫలాలు పొందడం కోసం ఎస్సీ సర్టిఫికెట్ కావాలి అనుకోవడం అత్యంత కుట్రపూరిత చర్య అని విమర్శించారు. మతం మారిన తర్వాత ఎస్సి సర్టిఫికేట్ ఉపయోగిస్తూ పొందుతున్న ఫలాలు అన్ని కూడా రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ చర్య వల్ల నిజమైన దళితులకు (లబ్ధిదారులకు) తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అన్ని మండలాల ఎమ్మార్వోలు స్పందించి, ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలస్వామి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సబ్సిడీ ఫలాలు కూడా హిందూ మతం వీడిన క్రైస్తవులు పొందుతున్నారని, ఇది పట్టపగలు చేసే దోపిడీ అని దుయ్యబట్టారు. విద్యా, ఉద్యోగం, రాజకీయాలలో కూడా నిజమైన ఎస్సీ లబ్ధిదారుల పొట్ట కొట్టి, వారి నోటికాడి ముద్దను లాక్కొని మతం మారిన క్రైస్తవులు ఎంజాయ్ చేయడం ద్రోహం అన్నారు. ఈ విషయంపై భారీ స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.మన చుట్టుపక్కల ఇంతటి వారైనా సరే హిందూ సర్టిఫికెట్ పొంది, ప్రభుత్వపరంగా ఫలాలు అనుభవిస్తున్న వ్యక్తులు మతం మారినట్లు తెలిస్తే , వెంబడే ఆయా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ విధమైన న్యాయపోరాటంతోనే నిజమైన లబ్ధిదారులకు మేలు కలుగుతుందని పేర్కొన్నారు. కొంతమంది దళిత నాయకులుగా చెప్పుకుంటున్నటువంటి వ్యక్తులు మతం మారి, తిరిగి రాజ్యాంగాన్ని, అంబేద్కర్ గారిని ప్రశ్నించే స్థాయికి ఎదిగారని దుయ్యబట్టారు. అది ముమ్మాటికి ద్రోహం అన్నారు. మతం మారిన వారు క్రైస్తవులుగా చలామణి అవుతున్నటువంటి వారు సుప్రీంకోర్టు తీర్పును ప్రశ్నిస్తూ పోరాటం చేస్తామనడం అంబేద్కర్ గారి పైనే, అంబేద్కర్ ఆశయాలపైనే ఎదురు దాడి చేసినట్లు అని బాలస్వామి తెలిపారు. రిజర్వేషన్లు పొందుతూ మతం మారిన వ్యక్తులు అంబేద్కర్ గారి ఆశయాలను ప్రశ్నించే స్థాయికి ఎదగడం విడ్డూరమన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలి కానీ, వాటిని వక్రీకరించే వ్యవహారం చేయడం దుర్మార్గమన్నారు. హిందూ, బౌద్ధ, సిక్కు మతాలలో మాత్రమే సామాజిక అసమానతలు, వివక్ష ఉన్నదని, కాబట్టి ఆయా మతాల వారికి మాత్రమే రిజర్వేషన్లు వర్తిస్తాయి అని బాలస్వామి చెప్పారు. ఈ విషయంలో గ్రామీణ స్థాయి నుంచి మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఒకవేళ హిందూ ధర్మం నచ్చకపోయినట్లయితే స్వచ్ఛందంగా హిందుత్వంలోని సర్టిఫికెట్ వీడి, బీసీ సర్టిఫికెట్ పొంది క్రైస్తవ మతం ఆచరించుకోవడంలో ఎవరికి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు.బీసీలు, ఓసీలు, ఎస్టీలు కూడా హిందుత్వాన్ని వీడి సర్టిఫికెట్ ఆధారంగా లబ్ధి పొందుతున్నారని, అది కూడా ద్రోహం అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ స్కీం కూడా వీడాలన్నారు. తమకు హిందూ జీవన విధానం నచ్చకపోతే వెంటనే ఆ సర్టిఫికెట్లు కూడా రద్దు చేసుకొని, నచ్చిన మతాన్ని స్వీకరించుకోవచ్చు. కానీ హిందూమతం ఆధారంగా సర్టిఫికెట్ పొంది ప్రభుత్వ ఫలాలు అనుభవిస్తామంటే అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.



ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు కోసం ఆయా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాలస్వామి సూచించారు. చదువుకున్న ప్రతి ఒక్కరిని అవగాహన పరిచి, అక్రమ ఫలాలు అనుభవిస్తున్న వారి భరతం పట్టడం కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మతం మారిన వారి సర్టిఫికెట్ రద్దు కోసం ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. రిజర్వేషన్లలో రాజకీయ పదవులు అనుభవిస్తున్న నాయకులు వారి ఒరిజినల్ మతం ఏమిటో, ఆచరిస్తున్న జీవన విధానం ఏదో ప్రజలకు స్పష్టం చేయాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్రం ధర్మచార్య సంపర్క ప్రముక్ పగుడాకుల బాలస్వామి నిలదీశారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ జేఏసీ నాయకులు..

### ఏప్రిల్ 17న నల్ల బ్యాడ్జీల ధర్నా..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ని ఉద్యోగ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఏప్రిల్ 17వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటలకు భోజన విరామ సమయంలో నిర్వహించనున్న నల్ల బ్యాచులు ధరించి ధర్నా కార్యక్రమానికి అనుమతి పొందారు.సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈట్టి కార్యక్రమం వ్యక్తిగత సమస్యల కోసం కాదని, లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ సజావుగా నడవడంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని, ప్రకృతి వైపరీత్యాలు, ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, శాంతిభద్రతలు, నీటి సరఫరా, శానిటేషన్, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రతి రంగంలో ఉద్యోగులే ప్రధాన భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం ఉద్యోగులు తమ న్యాయమైన హక్కులు అయిన డీఏ, ఇంక్రిమెంట్లు, పీఆర్‌సీ, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి ఎలాంటి ఉపకారాలు కాకుండా ఉద్యోగుల హక్కులేనని స్పష్టం చేశారు.ఉద్యోగుల జీతభత్యాల నుండి 15% మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడాన్ని స్వాగతించినప్పటికీ, వృద్ధ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం మాత్రమే సరిపోదని, వారిని ప్రత్యక్షంగా చూసుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా బదిలీల వల్ల ఉద్యోగులు కుటుంబాల నుంచి



దూరమవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని అన్నారు.కాబట్టి వృద్ధ తల్లిదండ్రులు ఉన్న ఉద్యోగులను వారి స్వంత జిల్లాల్లోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, బదిలీల విషయంలో సడలింపులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇది ఉపకారం కాదని, మానవతా బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే, 30--35 సంవత్సరాలు సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగులు తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కట్టారంపూర్ లో బుధవారం రోజున కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్, కట్టారంపూర్‌లో కిండర్‌గార్టెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. చిన్నారుల విద్యా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగర కార్పొరేషన్‌కు చెందిన 40వ డివిజన్ కార్పొరేటర్ నలువాల పుష్పలత రవీందర్37వ డివిజన్ కార్పొరేటర్ కొడూరి ఏ.పి.పి. చంద్ర ,36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్ ,రిషి స్కూల్స్ చైర్మన్ కామారపు చెన్నప్ప హాజరయ్యారు.అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ..బాల్య విద్య ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపల్ అర్చనా విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పాఠశాల యాజమాన్యం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, తల్లిదండ్రులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.





# వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనిఖీ.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ. పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్‌ను పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తో కలసి డీఎస్పీ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికార నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు.ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు






# కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌడ సంఘం సభ్యులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి వేల్పుగొండ, సింగరాయపల్లి గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ యువకులు రేవంత్ రెడ్డి పాలన బాగుందని అది చూసి మేం పార్టీలో జాయిన్ అవుతున్నామని తెలిపారు. టిపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు.ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, శంకర్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమా స్వామి గౌడ్, అంజా గౌడ్, నవీన్ గౌడ్, చరణ్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.





# సుద్దాల ధర్మారం అంగన్వాడి కేంద్రంలో 8వ పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంసుద్దాల ధర్మారం గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు 8వ పోషణ పక్వాడ్ లో భాగంగా అంగన్వాడి కేంద్రం లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ తెలియ చేయడం జరిగింది. అన్నారు అంగన్వాడి టీచర్లు చంద్రకళ రమాదేవి అరుణ సుద్దాల అంగన్వాడి టీచర్ మరియా ఆయాలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ధరణీ నగర్ నాలా విస్తరణ పనులను పరిశీలించి న పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ

**కూకట్ పల్లి నీలగిరి వార్త ..**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాల విస్తరణ పనులలో భాగంగా పరికి చెరువు అలుగు నుండి ప్రేమ్ సరోవహర్ అపార్టుమెంట్స్ వరకు రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే నాల విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , ఎస్ ఎన్ డి పి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధరణి నగర్ కాలనీ లో నాల విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులను రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మాణము పనులు చేపట్టడం జరుగుతుంది అని, నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని .ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరనుంది అని, నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని , ఒకప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని ,యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులకు పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ధరణి నగర్ నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినది, ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని గాంధీ ఆదేశాలు ఇవ్వడం జరిగినది. నాలల విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని , నాలల నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్ ను నిర్ధారించుకొని పనులు చేపట్టాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చూడలని , వరద ముంపు మళ్ళీ పునరావృతం కాకుండా నాలల విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని పి ఎ



సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది .ప్రతి వర్షానికి వరద నీరు కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని, నాల విస్తరణ , ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, పనులు పూర్తిచేయాలని అధికారులకు గాంధీ తెలియచేసారు.పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని, యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుడదని, పనులలో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన నాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు గాంధీ తెలియచేసారు. నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని గాంధీ అధికారులకు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఏ ఈ అరుణ్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, లక్ష్మణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ బీ బ్లాకులో పర్యటించినమాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని, ప్రేమ్ నగర్ బీ బ్లాకులో బుధ వారం రోజు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు స్థానిక నాయకులు, ప్రజలతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, పలు సమస్యలు తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ బీ బ్లాకులో జరుగుతున్న సీవరేజ్ అవుట్ లెట్ పైప్ లైను పనులను హమీద్ పటేల్ గారు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ వాటర్ వర్క్స్ అధికారి సందీప్ తో కలసి పరిశీలించటం జరిగింది. పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను నిర్వహించాలని కాంట్రాక్టర్ కు సూచించటం జరిగింది. తధానంతరం ప్రేమ్ నగర్ ఏ బ్లాకు నుండి, ప్రేమ్ నగర్ బీ బ్లాకులోకి ఉన్న చిన్న ఓపెన్ నాలా యొక్క సమస్యను స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్ గార్లతో కలసి పరిష్కారం దిశగా సమాలోచనలు, చర్చలు జరపటం జరిగింది. యుద్ధ ప్రతిపదికన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు కొరకు ప్రతిపాధన చెయ్యాలనిఈ సందర్భంగా అధికారులకు కోరటం జరిగింది. కాలనీలో కట్టిన భవనాలు, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని, ఓపెన్ నాలా యొక్క విస్తీర్ణం పెంచాలని, రానున్న వర్షం కాలంలోపే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు హమీద్ పటేల్ సూచించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, వాటర్ వర్క్స్ అధికారులు సందీప్, స్థానిక సీనియర్ నాయకులు యన్ రూపారెడ్డి, డాక్టర్ రమేష్, గొళ్ళెం యాదగిరి, గిరి గౌడ్, వెంకటేష్ యాదవ్, అబేద్ అలీ, రాజు, రాజీ రెడ్డి, సైదులు, సత్తిబాబు, మల్లేష్, కచ్చావా దీపక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత పై అందరిని చైతన్యం చేద్దాం.







## జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏ.సి.పి కె. వెంకట్ రెడ్డి

## శిఖర ఇంటర్నేషనల్ స్కూల్, బౌరంపేట్ లో "అరైవ్ అలైవ్" కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ రోజు, ఏ.సి.పి జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ శ్రీ కె. వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని శిఖర ఇంటర్నేషనల్ స్కూల్, బౌరంపేట్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, హెల్మెట్ స్ట్రాప్ సరిగా ధరించకపోతే జరిగే ప్రమాదాలు, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై వీడియోలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాలకు గురైన విద్యార్థులతో మాట్లాడి, వారు చేసిన తప్పులను మరియు వారి అనుభవాలను మిగతా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. పోస్ట్ కార్డులను విద్యార్థులకు అందజేసి, వారు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలు పాటించాలని లేఖలు రాయడం ద్వారా వాటిని వారి చిరునామాలకు పోస్టు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కె. వెంకట్ రెడ్డి గారు, శ్రీమతి హేమలత గారు (ప్రిన్సిపాల్, శిఖర స్కూల్, బౌరంపేట్), స్కూల్ స్టాఫ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వేసవిలో పక్షుల ప్రాణాలను కాపాడండి

## శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

వేసవిలో పక్షుల ప్రాణాలను కాపాడాలని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పిలుపు నిచ్చారు.మీ బాల్కనీ, టెర్రస్ లేదా కిటికీ అంచులో గిన్నెలో నీళ్లు పెట్టండి. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ దాహంతో ఉన్న పట్టణ పక్షులు నీరు అందక సొమ్మసిల్లి , మరణం బారిన పడతాయిన్నారు. ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వేదికగా నిలిచింది. పాఠశాల చైర్మన్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి చిన్నారుల సమక్షం లో పక్షులకు నీరు పెట్టి చిన్నారులు కూడా ఇలాంటి మంచి అలవాట్లు నేర్చుకోవాలని హితబోధ చేశారు. మీరు పెట్టే ఒక గిన్నె నీళ్లు వాటికి ప్రాణం పోసే సురక్షిత స్థలం అవుతుందనివిద్యార్థులకు విశదీకరించారు. నీడ ఉన్న చోట రోజూ శుభ్రమైన, తాజా నీళ్లు ఉంచడం వాటికి ఎంతో మేలు చేస్తుంది అని వారికి తెలియచేశారు.







# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపిన జిల్లా మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

జిల్లా మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. గుట్ట కింది రవికుమార్ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జ్. చిట్టి గిద్ద. కిష్టయ్య నవాబుపేట్ మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ దాసరి సుధాకర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ శుభాకాంక్షలు తెలియజేశారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

భారత ప్రభుత్వ హై లెవెల్ కమిటీలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు చోటు

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ పక్షాన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు హృదయపూర్వక శుభాకాంక్షలు

భారత ప్రభుత్వం ప్రకటించిన మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శత జయంతి హై లెవెల్ ఉత్సవ కమిటీ లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు దేశంలోని ప్రముఖుల సరసన చోటు కల్పించడం యావత్ మాదిగ జాతి గర్విస్తుంది

ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవ కమిటీలో మాజీ రాష్ట్ర పతులు, ప్రధానులు,







34 మంది కేంద్ర మంత్రులు, 26 రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ఉప ముఖ్య మంత్రులు ఇందులో సభ్యులుగా ఉన్నారు

ఈ ఉత్సవాలు రెండు సంవత్సరాల పాటు కొనసాగ నున్నాయి

ఈ కమిటీ ప్రధానమంత్రి అధ్యక్షతన ప్రణాళికలు , విధానాలు ఆమోదం తెలపడం , వాటి అమలును

ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది

మహాత్మ జ్యోతిరావు పూలే సిద్ధాంత భావజాలాన్ని వ్యాప్తి చేసే సామాజిక ఉద్యమ కారుడి కేటగిరిలో ఈ స్థానం లభించడం ఎంతో గర్వకారణం

అందుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ పక్షాన, అణగారిన ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గారి చేతుల మీదుగా అంగన్ వాడి టీచర్లకు నూతన "సెల్ ఫోన్లు" అందజేత

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీపీవో అధికారిణి రేణుక ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా కుత్బుల్లాపూర్ లోని దాదాపు 190 మంది అంగన్ వాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కృష్ణప్రియ, భాగ్య, జ్యోతి, వరలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాలికల హాస్టల్ లో జరిగిన సంఘటనకు బాధ్యులైన సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి

## అఖిల భారత విద్యార్థి సమైక్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా అఖిల భారత విద్యార్థి సమైక్య. ఏఐఎస్ఎఫ్. సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా కామారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి. శివప్రసాద్, జిల్లా కో కన్వీనర్. ఎల్ సంపత్ కుమార్ వారు మాట్లాడుతూ, నిన్న ఎల్లారెడ్డి బాలికల హాస్టల్ లో జరిగిన సంఘటనకు బాధ్యులైన హాస్టల్ వార్డెన్ మరియు ఎల్లారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిని ఇతర సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని వారన్నారు. రాత్రిపూట హాస్టల్ వార్డెన్ మరియు వాచ్ మెన్. కుక్. ఇతర సిబ్బంది అమ్మాయిల హాస్టల్లకు ఉండవలసిన బాధ్యత రాత్రి పూట ఆయన రాత్రి జరిగిన సంఘటనకు అమ్మాయి చనిపోయిన తర్వాత ఉదయం నాలుగు నుండి ఐదు గంటల ప్రాంతంలో హాస్టల్ పిల్లలకు తెలవకుండా ఎల్లారెడ్డి హాస్పిటల్ తరలించడం జరిగింది అప్పటికే అమ్మాయి చనిపోయినట్టు వైద్యులు తెలపడం జరిగింది. అమ్మాయిని చూడవలసిన హాస్టల్ సిబ్బంది గానీ వార్డెన్ గాని ఎవరూ కూడా అందుబాటులో లేకపోవడం వల్ల అమ్మాయి మరణించడం జరిగింది. అనంతరం వారి తల్లిదండ్రులకు సిబ్బంది ఫోన్ ద్వారా తెలియపరచడం జరిగింది. ఇదే పరిస్థితి వార్డెన్ గాని సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి గాని వారి పిల్లలకు జరుగుతే పరిస్థితి ఇదే విధంగా ఉంటుందని వారన్నారు. ఇప్పటికైనా అమ్మాయికి తల్లిదండ్రులకు 25 లక్షల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా అమ్మాయి చనిపోయిన దానికి బాధ్యులుగా హాస్టల్ వార్డెన్ జిల్లా అధికారులు హాస్టల్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారన్నారు ఇప్పటికైనా అమ్మాయి చనిపోవడానికి బాధ్యులు హాస్టల్ వార్డునని ఆమె వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ వి.శివప్రసాద్, జిల్లా కో. కన్వీనర్. ఎల్. సంపత్ కుమార్. సన్నీ . పి జస్వంత్ రవికుమార్ రణధీర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# కామారెడ్డి జిల్లా కేంద్రంలో యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు.నాయకులు మాట్లాడుతూ యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల దేశీయ రైతులు, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం వల్ల విదేశీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం లభించి, స్థానిక ఉత్పత్తులు మరియు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, యూఎస్ ట్రేడ్ డీల్‌ను వెంటనే పునర్విమర్శించాలని డిమాండ్ చేశారు.ఈ సత్యాగ్రహ దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ యువజన కార్యదర్శి రోషిణి జైస్వాల్, కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ ఉమారాణి విచ్చేసి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు శ్రీనివాస్, సర్దార్, ఇమ్రోజ్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్, జిల్లా కార్యదర్శులు అజ్మత్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.







# రహదారి భద్రతతోనే సురక్షిత ప్రయాణం

## అవగాహన సదస్సు - రవాణా శాఖ, కామారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పలు గ్రామాల్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో “ూతీతీఅజవ ూశ్రీఅజవ” (సురక్షితంగా చేరుకోండి) ఇతివృత్తంతో హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శబ్దిపూర్, నరసన్నపల్లి గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ జడ్. రజిని భాయ్, ఇర్షాద్ అలీ, కృష్ణ తేజ పాల్గొని మాట్లాడారు.ఏ ఎమ్ వి ఐ రజిని భాయ్ మాట్లాడుతు రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం రావడం అత్యంత అవసరమని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారానే ప్రమాదాల బారి నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆమె వివరించారు.






# టీయుఎఫ్ టీవీ ఆధ్వర్యంలో వేములవాడ ప్రధాన కార్యాలయం నందు సన్నాహక సదస్సు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు టీయుఎఫ్ టీవీ ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు సమావేశమునకు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశం నకు ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ ఛానల్ విభాగం రాష్ట్ర చైర్మన్ వెంగళ భాస్కర్ ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నెమల్ల వెంకటేష్ గౌరవ అతిథులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా కోశాధికారి బుర్రి శంకరయ్య టీయుఎఫ్ టీవీ ఆఫీస్ మేనేజర్ పడాల శ్రీధర్ అతిథులు గంభీరావుపేట మండల కళాకారుల విభాగం కన్వీనర్ వనం రాజయ్య బోయిన్ పల్లి మండల కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి బిల్ల వెంకట్ నరసయ్య చందుర్తి మండల కళాకారుల విభాగం ఉపాధ్యక్షులు కల్లెడ నరసయ్య వేములవాడ మండల కళాకారుల విభాగం ప్రెస్ మీడియా కార్యదర్శి ఎర్ర రవిరాజు కళాకారులు వేదిరె రవి గౌడ్, సావణపల్లి లక్ష్మీనారాయణ వివిధ మండలాల అధ్యక్షులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు ముందుగా వేదిరె రవి కళా బృందం శ్రావణ పెల్లి లక్ష్మీనారాయణ కళాబృందం కళాకారులచే సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఉద్యమ గీతాలతో పాటు ఒగ్గు కథ ప్రధాన కథకులు వనం రాజయ్య కళాబృందంచే పాడిన పాటలు అలాగే బిల్ల వెంకట్ నరసయ్య కళాబృందం పాడిన గీతాలను వినిపించారు అనంతరం ఉద్యమ కళాకారుల రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ 18వ తేదీన జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సులను విజయవంతం చేయాలని కోరారు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్




కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగు సదస్సుకు తెలంగాణలోని 33 జిల్లాల కళాకారులు విభాగం కన్వీనర్లు అధ్యక్షులు కోఆర్డినేటర్లు పూర్తి బాధ్యతలు తీసుకొని కళాకారులందరూ మర్రి కృష్ణారెడ్డి తార్నాక హైదరాబాద్ ఫంక్షన్ హాల్ నందు జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం కు విచ్చేసిన టీయుఎఫ్ టీవీ ఛానల్ రాష్ట్ర చైర్మన్ వెంగళ భాస్కర్ ఆఫీస్ మేనేజర్ పడాల శ్రీధర్ ను సత్కరించారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారులు మహిళా కళాకారిణిలు 13 మండల అధ్యక్షులు అన్ని మండల కళాకారులు హైదరాబాద్ తరలి వెళ్లాలని కోరారు జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈరోజు జరిగిన సన్నాహక సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేసినారు

# ప్రమాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మహమ్మద్ నగర్‌లో నిర్వహించిన మరో కార్యక్రమంలో ఏ ఎం వి ఐ లు ఉదయ్, మధుకర్ పాల్గొని గ్రామ పాలకవర్గం మరియు ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామం ప్రమాద రహిత గ్రామంగా మారాలని, డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వారు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.







# గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణ ను అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది.

ఇటీవల రాంచీ, రాజగిర్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో ఆమె అద్భుత ప్రదర్శనతో భారత జట్టుకు ఎంపికైంది. ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని సెంటర్‌లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ (ఖ-18) ఆసియా కప్‌కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది.అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



# యం.జి.యం హాస్పిటల్

ఐ యన్ టీ యూ సి కమిటీ ఆధ్వర్యంలో

అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.

సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యమని ప్రతిజ్ఞ చేసిన నాయకురాళ్లు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ. సరళా రాణి నాయకత్వంలో, యం.జి.యం బ్రాంచ్ కమిటీ సెక్రటరీ ప్రీతి సజినీ అధ్యక్షతన, కోశాధికారి ఎం.డి. సల్మా ఉపాధ్యక్షురాలు ఎస్. రాజ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో, వరంగల్ యం.జి.యం హాస్పిటల్ ఐ.ఎన్.టి.యూ.సి యూనియన్ కార్యాలయంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, నాయకురాళ్లు మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో ఉన్న వివక్షలు, అసమానతల నిర్మూలన కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.“జుఎబఝేవ... ూస్త్రఝేవ... ూతీస్త్రుఅఱఓవ --- ఇదే సమాజ మార్పుకు మార్గం” అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా యం.జి.యం బ్రాంచ్ నాయకులు, నాయకురాళ్లు సమాన సమాజ నిర్మాణం కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 సుజాత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నాగ కుమారి, తబీతా కుమారి, సుధీవన తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఉదయ్ కృష్ణ, మున్వారున్నిసా, లావణ్య, నాగమణి, ప్రమీల, స్పందన, మాధవి, సుజాత, గీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విశ్వనాధ కాలనీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

135వ, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం విశ్వనాధ కాలనీ శంభునిపేట యందు కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేసి పూలమాల ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆకారపు రాజగోపాల్ రావడం జరిగింది వలపదాసు కృష్ణ అంబేద్కర్ ఐక్యవేదిక ప్రతినిధి కత్తి సాంబయ్య రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ ూూ× , కర్నే వాసుదేవ్ బిజెపి నాయకులు, సింగర్ ఎల్లన్న , వడ్లకొండ జగన్నాథం , పోలెపాక జనార్ధన్, మండల పరిషరాములు , ధర్మపురి రాజ గోవింద సార్,నిహారిక మైదం సుదర్శన్,పేర్న భరత్,గోపి, పాండు తదితర స్థానిక ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

